# ఎన్టీపీసీలో టెండర్ వివాదం!

- చట్టబద్ధంగా గెలిచినా చట్టవిరుద్ధ అడ్డంకులు!
- కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం పై కుందన పల్లి గ్రామస్థుల ఆందోళన
- పోలీస్ కమిషనరేట్ ఎదుట ధర్నా – న్యాయం చేయాలని డిమాండ్



6 లో

DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, నవంబర్ 9, 2025



# కబ్జాలో కంది సాగు

## సాగు మాటున రియల్ ఎస్టేట్ వ్యాపారం

- అన్నీ నేను చూసుకుంటా అని హామీ ఇస్తున్న నాలుగో సింహం
- నలుగురు ఒక్కటై దుర్మార్గానికి పాల్పడుతున్నారు..
- ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ పాపాలు మూటగట్టుకుంటున్నారు..
- లక్షల్లో జీతాలు కోట్లల్లో వ్యాపారాలు
- కలెక్టర్ సాబ్ రెవెన్యూ శాఖ పై దృష్టి సారించండి

3 లో

దోచుకున్నోడికి దోచుకున్నంత ఇష్టానుసారంగా సర్కారు స్థలాల కబ్జా కొనసాగుతుంది. అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల ప్రోత్సాహం ఉండడంతో కొందరు అక్రమార్కులు అడ్డదారిలో ప్రభుత్వ భూములను తమ సొంతం చేసుకునే పనిలో పడ్డారు. సెంట్లు, గుంటలు కాకుండా ఏకంగా ఎకరాల పరిధిలో భూములను కబ్జా చేసి మాకు ఎవరు సాటి లేరనే విధంగా ప్రవర్తిస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా వారి చట్టాలను బూచిగా చూపి ప్రభుత్వ భూములను దండుకునే పనిలో పడ్డారు. వాస్తవానికి ఏజెన్సీ ఏరియాలో కొందరు వారికి సంబంధించిన చట్టాలను అనుసరిస్తూ రాజ్యాంగ నిబంధనలను పాటిస్తున్నారు. మరికొందరు చట్టాలు వారి చుట్టాలుగా మార్చుకొని ప్రతి భూమి మాదే అన్నట్టుగా వ్యవహరిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించి కొన్ని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి బ్లాక్ మెయిల్ దందాకు పాల్పడుతున్నారు. ఇందులో ముఖ్యంగా వ్యవస్థలో పలుకుబడి ఉన్న వారిని రంగంలోకి దింపి వారికి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. -మణుగూరు, డిడి9 వార్త




# బెల్టుతో బేజారు

## అర్ధరాత్రి దాటినా ఆగని మద్యం అమ్మకాలు

- జనావాసాల మధ్యలోనే సాగుతున్న మద్యం విక్రయాలు
- నిబంధనలకు నీళ్లొదిలిన అధికారులు
- గ్రామాలను సైతం మద్యం మత్తులో ముంచేస్తున్న వైనం
- బాధ్యతలు మరిచి మద్యానికి బానిసలవుతున్న యువత
- అ'క్రమంగా' అనే 'అర్థం' మింగేసిన అధికారులు

2 లో

గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.. బస్టాండ్ సమీపంలో, మెయిన్ రోడ్ల పైన, జనావాసాల మధ్యలో బెల్టు షాపులు నడుపుతున్నారు. పేరుకు మాత్రమే హోటల్లు, పాన్ షాపులు కానీ లోపల అమ్మేదంతా ఆల్కహాలేనని స్థానికులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. విద్యాలయాలకు, దేవాలయాలకు అతి సమీపంలో కూడా స్వేచ్ఛగా బెల్టు షాపులు నడుపుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెస్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తోంది.. - చర్ల, (డిడి 9 వార్త)

## నరసింహసాగర్ ఐకేపీ సెంటర్ కేటాయింపులో దౌర్జన్యం

మహిళలకు అన్యాయం



5 లో

## లక్కీ డ్రా, స్కీంల పేరుతో మోసాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

5 లో




# బెల్టుతో బేజారు

## అర్ధరాత్రి దాటినా ఆగని మద్యం అమ్మకాలు

- జనావాసాల మధ్యలోనే సాగుతున్న మద్యం విక్రయాలు
- నిబంధనలకు నీళ్లోదిలిన అధికారులు
- గ్రామాలను సైతం మద్యం మత్తులో ముంచేస్తున్న వైనం
- బాధ్యతలు మరిచి మద్యానికి బానిసలవుతున్న యువత
- మత్తులో మానవత్వాన్ని మర్చిపోతున్నారు
- జరుగుతున్న ప్రమాదాలు పెరుగుతున్న మరణాలు
- అ'క్రమంగా' అనే 'అర్థం' మింగేసిన అధికారులు

**చర్ల, నవంబర్ 8( డిడి 9 వార్త)**
"పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు"అనే సామెత రానురాను కనుమరుగైపోతుంది. గ్రామాలు అంటేనే ప్రశాంతమైన వాతావరణానికి చిరునామా. ఏ అరమరికలు లేని మనుషులు, కల్మషం లేని మనసులు, దురలవాట్లకు దూరంగా ఉండే జనం. ఇది ఒకప్పటి మాట ఇప్పుడు అంతా విరుద్ధం. అలాంటి గ్రామాలలో నిత్యం మద్యం మత్తులో తూగుతున్న జనం దీనికి కారణం గ్రామాల్లో సైతం విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతుండడం. బస్టాండ్ సమీపంలో, మెయిన్ రోడ్ల పైన, జనావాసాల మధ్యలో బెల్టు షాపులు నడుపుతున్నారు. పేరుకు మాత్రమే హోటల్లు, పాన్ షాపులు కానీ లోపల అమ్మేదంతా ఆల్కహాలేనని స్థానికులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. విద్యాలయాలకు, దేవాలయాలకు అతి సమీపంలో కూడా స్వేచ్ఛగా బెల్టు షాపులు నడుపుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని ప్రజల నుండి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలకు నీళ్లోదిలిన అధికారులు, నిద్ర నటిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం ఇది ప్రస్తుత పరిస్థితి అని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బెల్ట్ షాపులు పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉండేవి కానీ ఇప్పుడు గ్రామాలలో సైతం పట్టణాలకు దీటుగా అధిక సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. తక్షణమే అధికారులు మేల్కొని వాటిని నియంత్రించాలని ప్రజలు కోరుకుంటున్నారు. బెల్టు షాపులకు అనుమతులు లేకపోయినా అక్రమంగా మద్యం విక్రయిస్తూ అత్యాశతో లాభాల కోసం ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. మద్యానికి బానిసలై వారి పిల్లల్ని మంచి చదువులు చదివించలేక, ఉండడానికి సొంత గూడు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భార్యాభర్తల మధ్య తీవ్ర వివాదాలు, తగాదాలు చోటు చేసుకుని అవి విడాకుల వరకు వెళ్లడం, కొన్ని సమయాల్లో ఆత్మహత్యలకు కూడా దారితీస్తున్నాయి.

ఈ నేపథ్యంలో మద్యానికి బానిసలై యువత వారి భవిష్యత్తును చేజేతులారా వారే నాశనం చేసుకుంటున్నారు. మద్యం మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మానభంగాలు దొంగతనాలు దోపిడీలు , కిడ్నాపులు,కొన్ని సమయాల్లో హత్యలు కూడా జరిగిన దాఖలాలు లేక పోలేదు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవించి ఎంతోమంది యువకులు అతి చిన్న వయస్సులోనే తనువు చాలిస్తున్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయినప్పటికీ మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలోనే ఉంది ఎందుకు నిరుద్యోగం, పేదరికంతో పాటు అవినీతి, అక్రమాలు లాంటివి మన దేశంలో పెచ్చరిల్లిపోతున్నాయి.



### ప్రశ్నార్ధకంగా మిగులుతున్న యువత భవిత...?

మద్యం, మత్తు పదార్థాలకు బానిసలైన యువత భవిష్యత్తును మరిచి జీవితంలో ఏ గమ్యాన్ని నిర్దేశించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మద్యం మత్తులో చిత్తవుతున్న జనం బాధ్యతలను మరిచి ప్రవర్తిస్తున్నారు. అసలే యువత ఓ ప్రక్క నిరుద్యోగంతో సతమతమవుతుంటే మధ్యలో మద్యం జీవితాలను చిద్రం చేస్తోంది. రాత్రింబవళ్లు కష్టపడి పైసా పైసా కూడబెట్టిన సొమ్మంతా నాశనం చేస్తుంటే ఇక అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది అనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. అది అలా ఉంచితే వైన్ షాప్ యజమానులు అత్యాశకు పోయి వారి షాపుల్లో విక్రయించాల్సిన సరుకు బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. బెల్టు షాపులలో వారు విక్రయించిన ధర కంటే అధిక ధరలకు మద్యం అమ్మడం వల్ల వైన్ షాపు, బెల్టు షాపుల యజమానులు లాభపడుతున్నారు ఇక్కడ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోయేది ఎవరంటే పేద ప్రజలు. ఎక్సైజ్ శాఖ అధికారులు లైసెన్సుడ్ వైన్ షాపులకు మాత్రమే మద్యం అమ్మకాలకు అనుమతులు ఇవ్వగా ఇక్కడ ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా వైన్ షాపులను నిర్దిష్ట సమయం కంటే రెండు గంటలు ముందుగానే మూసి వేయడం వెనుక ఏమైనా మతలబు ఉందా అంటే ఉందనే చెబుతున్నారు స్థానికులు. వైన్ షాపులకు బెల్టు షాపులకు మధ్య జరిగే అక్రమ ఒప్పందం ప్రకారం వైన్ షాపులు మూసివేయగానే బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు జోరందుకుంటాయి. వినియోగదారులు ఏ వస్తువునైనా ఎమ్మార్పీకే విక్రయించాలనుకుంటారు అత్యవసరమైతే తప్ప అధిక ధరలకు విక్రయించరు. కానీ మద్యానికి అలవాటు పడినవారు ఎంత అధిక ధర కైనా కొనుక్కుంటారు ఇదే లాజిక్ ఇక్కడ. తెలంగాణ రాష్ట్రంలో అసలు అనుమతులే లేని బెల్ట్ షాపులు ప్రధాన రహదారులపై, జనావాసాల మధ్యలో, మండల నడిబొడ్డులో అడుగు తీసి అడుగేస్తే ఒకటి, గల్లీకొకటి ఎలా పుట్టుకొస్తున్నయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యథేచ్ఛగా సాగుతున్న మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే అనధికార మద్యం దుకాణాలను తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.





# కబ్జాలో కంది సాగు

## సాగు మాటున రియల్ ఎస్టేట్ వ్యాపారం

- అన్నీ నేను చూసుకుంటా అని హామీ ఇస్తున్న నాలుగో సింహం
- నలుగురు ఒక్కటై దుర్మార్గానికి పాల్పడుతున్నారు..
- ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ పాపాలు మూటగట్టుకుంటున్నారు..
- లక్షల్లో జీతాలు కోట్లల్లో వ్యాపారాలు
- కలెక్టర్ సాబ్ రెవెన్యూ శాఖ పై దృష్టి సారించండి

దోచుకున్నోడికి దోచుకున్నంత ఇష్టానుసారంగా సర్కారు స్థలాల కబ్జా కొనసాగుతుంది. అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల ప్రోత్సాహం ఉండడంతో కొందరు అక్రమార్కులు అడ్డదారిలో ప్రభుత్వ భూములను తమ సొంతం చేసుకునే పనిలో పడ్డారు. సెంట్లు, గుంటలు కాకుండా ఏకంగా ఎకరాల పరిధిలో భూములను కబ్జా చేసి మాకు ఎవరు సాటి లేరనే విధంగా ప్రవర్తిస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా వారి చట్టాలను బూచిగా చూపి ప్రభుత్వ భూములను దండుకునే పనిలో పడ్డారు. వాస్తవానికి ఏజెన్సీ ఏరియాలో కొందరు వారికి సంబంధించిన చట్టాలను అనుసరిస్తూ రాజ్యాంగ నిబంధనలను పాటిస్తున్నారు. మరికొందరు చట్టాలు వారి చుట్టాలుగా మార్చుకొని ప్రతి భూమి మాదే అన్నట్టుగా వ్యవహరిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించి కొన్ని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి బ్లాక్ మెయిల్ దందాకు పాల్పడుతున్నారు. ఇందులో ముఖ్యంగా వ్యవస్థలో పలుకుబడి ఉన్న వారిని రంగంలోకి దింపి వారికి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

మణుగూరు, నవంబర్ 8, డిడి9 వార్త

## వెన్నుదన్నుగా నిలుస్తున్న నాలుగో సింహం..

మణుగూరు 314 సర్వే నెంబర్ భూ కబ్జాదారులకు అండగా నిలుస్తోంది. ఈ ప్రాంతాన్ని కొందరు అక్రమార్కులు కబ్జాలు చేసి భూముల అమ్ముకున్న చరిత్రలు ఉన్నాయి. అయితే గతంలో పనిచేసిన ఓ తహసీల్దార్ ఆర్ అండ్ ఆర్ కాలనీకి సంబంధించిన స్థలం ప్రక్కనే గల భూమిలో ఒక బోర్డు పాతారు. అది ఏమిటంటే ఇది సర్కారు స్థలము ఎవరు దీన్ని కబ్జా చేసిన చర్యలు చేపడతామని, కానీ ఆయన మే నెలలో బదిలీ అయిన వెంటనే ఆ స్థలంలో ఆ బోర్డు పీకేసి ఏకంగా భూమిని చదును చేసి కంది సాగు చేస్తున్నారంటే ఎంతకు బరితెగించారో అక్రమార్కులు అర్థమవుతుంది. వాళ్లు చెప్పుకు వచ్చేది మాకు అన్ని అనుమతులు ఉన్నాయి అని, కానీ శాటిలైట్ సర్వే ప్రకారం ఆ భూమి ప్రభుత్వ భూమిగా స్పష్టమవుతుంది. గతంలో నాగరాజు తాసిల్దార్ ఉన్నప్పుడు ఆ భూమిని సర్వే చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించి న్యాయస్థానానికి నివేదిక అందించినట్లు ఆధారాలు ఉన్నాయి. కానీ ఓ నలుగురు వ్యక్తులు పూర్తిగా ఆ స్థలాన్ని మాదని చెప్పుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా గతంలో మణుగూరు పోలీస్ శాఖలో పని చేసిన ఓ డ్రైవర్ ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉన్న వ్యక్తులకు వెన్నుముక పనిచేస్తూ ఎవరు అడ్డు వచ్చినా నేను చూసుకుంటానని భరోసా ఇస్తున్నట్లు సమాచారం. లక్షల్లో జీతాలు తీసుకుంటూ కోట్ల వ్యాపారం చేస్తున్న ఖాకీ అక్రమార్కుల పై ఎస్పీ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు

## లక్షల్లో జీతాలు కోట్లల్లో వ్యాపారం..



రెవెన్యూ శాఖలో అధికారులకు అవినీతి అంటే రోజువారి కార్యకలాపాల్లో భాగంగా మారింది. ప్రభుత్వ శాఖలో పని చేస్తూ ఎటువంటి జంకు, భయం లేకుండా అవినీతి బరితెగింపుకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లడవుతున్నాయి. ముఖ్యంగా భూముల విషయంలో సర్వేలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడుతూ పాపాలు మూటగట్టుకుంటున్నారని తేటతెల్లమవుతుంది. 314 సర్వే భూమిలో గతంలో పనిచేసిన తహసీల్దార్ కు ఓ సీనియర్ అసిస్టెంట్ ప్రభుత్వ భూముల గురించి అన్ని విషయాలు తెలియజేసి ఆ ప్రాంతాల్లో బోర్డులు పెట్టించి బాధితుల నుండి సెటిల్మెంట్లు చేసుకొని కోట్ల రూపాయలు దండుకున్నారని విశ్వసనీయ సమాచారం. వారు పాల్పడిన అవినీతి దారిలోనే కొందరు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు నడుస్తూ 314 సర్వే భూమిలో పెద్ద మొత్తంలో డబ్బులు దండుకొని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మణుగూరు ప్రాంతం రెవిన్యూ శాఖ అధికారుల అవినీతి చేష్టల వలన పూర్తిగా భ్రష్టు పట్టించారని ప్రజల నుండి విమర్శలు వస్తున్నప్పటికీ వారి తీరు మార్చుకోవడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ కోట్ల రూపాయలు అక్రమ వ్యాపారాలపై సంపాదించి ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నారనే వార్తలు వీరిపై బలంగా వినిపిస్తున్నాయి.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**మంగపేట నవంబర్08డీడీ 9వార్త**

మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన వెలిశాల సంతోష్ వెన్నెల దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు అందులో ఒక అబ్బాయికి ఆరోగ్యం బాగాలేక హన్మకొండకు హాస్పిటల్ కి తీసుకెళ్లిన సంతోష్ హాస్పిటల్ లో ఉన్న సమయంలో శనివారం మధ్యాహ్నం 12 గంటల సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో తన ఇల్లు మొత్తం కాలిపోయింది సుమారు 100000 రూపాయల నష్టం జరిగిందని గ్రామస్తులు చెప్పడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన వారము దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా సంతోష్ వెన్నెల దంపతులు వేడుకున్నారు.



# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**డిడి9వార్త:కన్నాయిగూడెం:-:-**

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కన్నాయిగూడెం మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్,బీసీ జెఏసి మండల అధ్యక్షులు ముదురుకోళ్ల భిక్షపతి, గద్దం నాగేష్,(మాజీ ఉప సర్పంచ్) శ్రీధర్ మౌనిక సుమన్ (మాజీ సర్పంచ్) ములుగు జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటి మెంబర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సునార్కని రాంబాబు, కన్నాయిగూడెం టౌన్ అధ్యక్షులు మంగళరం సత్యం ,మహిళా మండల అధ్యక్షురాలు కొరగట్ల అనిత, మండల సీనియర్ నాయకులు బొగ్గుల సుధాకర్, పూజారి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు ,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ కృష్ణ అద్వానీ 97వజన్మదిన వేడుకలు

**నవంబర్ 08 డి డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ జన్మదిన వేడుకలు బిజెపి మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్ కేక్ కట్ చేయడం జరిగింది, అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యున్నత రాజనీతిజ్ఞులలో ఒకరు తరతరాలుగా బిజెపి కార్యకర్తలకు మార్గదర్శక కాంతి పుంజమైన భారతరత్న ఆదర్శనీయులు , పూజ్యులు శ్రీ లాల్ కృష్ణ అద్వానీజీ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# జస్టిస్ గవాయిపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ 'చలో ఢిల్లీ'

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 08(డీడీ9 వార్త) :**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, న్యాయవ్యవస్థకు మద్దతుగా దళితుల ఆత్మగౌరవాన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో నవంబర్ 17న హలో మాదిగ .. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పోచిరాం తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై ఒక న్యాయవాది చెప్పు విసిరి దాడి చేయ దానికి ప్రయత్నించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితుడైనందునే దాడి చేసిన నిందితుడిపై ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిశ్శబ్దం దేశంలో ఇంకా పాతుకుపోయిన అంటరానితనాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ దాడిని కేవలం వ్యక్తిపై జరిగిన దాడిగా కాకుండా, దళిత సమాజంపై, న్యాయవ్యవస్థపై, రాజ్యాంగంపై జరిగిన దాడిగా ఎమ్మార్పీఎస్ పరిగణిస్తోందని తెలిపారు. నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సుప్రీంకోర్టు, జాతీయ మానవ హక్కుల కమిషన్ వంటి వ్యవస్థలు ఈ సంఘటనను సుమోటోగా ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. న్యాయవ్యవస్థకు మద్దతుగా, దళితుల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు ఈ నెల 17న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం జరుగనుందని, ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఏ.శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, దప్పు లాలయ్య, శ్రీకాంత్ కరెవర్, సాయిలు పాల్గొన్నారు.

# తరుగు పేరిట మోసం... రైస్ మిల్లర్లపై ఉక్కుపాదం మోపాలి

**నిజామాబాద్, నవంబర్ 08(డీడీ9 వార్త) :**

వరి ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. ప్రభాకర్ ఆరోపించారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిల్లర్లు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అధిక మొత్తంలో తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. దీని వల్ల అన్నదాతలు తమ శ్రమకు తగ్గ గిట్టుబాటు ధర పొందలేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిల్లర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో కురిసిన అకాల వర్షాలు కారణంగా రైతాంగం అపారమైన నష్టాన్ని చవిచూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు రూ.10,000 నష్టపరిహారం ఇస్తామని ప్రకటన హామీ కేవలం మాటలకే పరిమితమైందని, ఇప్పటికీ ఏ ఒక్క రైతుకు కూడా నయాపైసా సహాయం అందలేదని విమర్శించారు. హామీ ఇచ్చిన నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.దేవారం, జిల్లా అధ్యక్షుడు సురేష్, ప్రధానకార్యదర్శి బాబన్న, జిల్లా ఉపాధ్యక్షుడు రాజన్న, కార్యదర్శి దామోదర్, కిషన్, కోశాధికారి లింబాద్రి, నాయకులు రమేష్, పోశన్న, లింబాద్రి, కిషోర్, సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసి నన్ను బ్రతికించండి

- **కిడ్నీ వ్యాధి గ్రస్తుడు మడావి విజయ్ కుమార్..**
- **దాతల నుండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు**

**డిడి9 వార్త ఆదిలాబాద్ జిల్లా:-**

నాపేరు మడావి విజయ్ కుమార్.. మాది ఆదిలాబాద్ జిల్లాలోని బజార్హత్నూర్ మండలం లోని...ఏసాపూర్.. నేను ఎస్టీ పరదాన్ కులానికి చెందిన వాడను... నా వయస్సు 30... గత 7 సంవత్సరాలుగా దయాలసిస్ పేషెంట్ ను..... ప్రస్తుతం నేను దయాలసిస్ వైద్యం కోసం ఒకరోజు విడిచి ఒకరోజు ఆదిలాబాద్ లోని రిమ్స్ కు వెళ్లాలి కాబట్టి.. మా మారుమూల గ్రామం నుండి వెళ్లడం కష్టమవుతుందని...ఇచ్చోడ లో రూమ్ కిరాయి తీసుకొని ఉంటున్నాను. నాకు భార్య , 10 సంవత్సరాల కొడుకు, 8 సంవత్సరాల పాప ఉంది... గత 7 సంవత్సరాలుగా దయాలసిస్ చికిత్స అందుకుంటున్నాను. ఇచ్చోడ లో రూమ్ కి కిరాయి...3000 రూపాయలు...ప్రస్తుతం నాకు ఉన్న 3 ఎకరాల భూమికి వచ్చే కౌలు డబ్బులు+ మా భార్య కూలి పనిచేసి నన్ను బ్రతికిస్తుంది...గత రిమ్స్ నుండి సంవత్సరం క్రితం... పంజాగుట్టలోని నిమ్స్ కు పంపించడం జరిగింది. 15 రోజులు వైద్యం అందించి.. కిడ్నీ సర్దుబాటు అయ్యాక.. మీకే ఫోన్ వస్తుంది అప్పుడు రావాలని... తిరిగి పంపించారు.. నాకన్నా ముందు 5000 మంది దరఖాస్తు చేసుకున్నారు.. నా వరకు రావాలంటే ఏ 10 సంవత్సరాలు అవుతుందో... అప్పటివరకు నా జీవనం ఏం మేము కావాలి.. ఒకవేళ నాకేమైనా జరిగితే.నా కుటుంబం ఏం కావాలి....అని మానవత్వం చాటుకుంటున్న ఎంతో మంది .. స్పందించి నన్ను బ్రతికించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు..... ఒకవేళ నాకేమైనా జరిగితే... నా కుటుంబం నా పిల్లలు ఏం కావాలి... కాబట్టి మీరు ఈ పేదవాని గురించి ఆలోచించి నాకు కిడ్నీ మార్పిడి కి ఆర్థికంగా సహకరించి నన్ను బ్రతికించాలని , నా కుటుంబానికి అండగా నిలవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను....ఇట్లు... మడావి విజయ్ కుమార్, దయాలసిస్ పేషెంట్, ఇచ్చోడ ఆదిలాబాద్ జిల్లా.మొబైల్ నెంబర్ 7672005462..7702586324... phone pay+ google pay..... number...







# సాలురలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 08(డీడీ9 వార్త) :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను సాలుర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ నేతలు కేక్‌ను కటింగ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వరి ధాన్యం బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తున్న నేపథ్యంలో రైతులు, నాయకులు తమ కృతజ్ఞతను వినూత్నంగా చాటుకున్నారు. రైతుల పక్షాన నిలబడినందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్రావు, ప్రభుత్వ సలహాదారులు పెద్దలు రైతుబాంధవులు సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంధర్నా రవి, సాలూర పీఏసీఎస్ చైర్మన్ అల్లే జనార్దన్, సీనియర్ నాయకులు అల్లే రమేష్, ఖాజాపూర్ అశోక్, కుమ్మన్‌పల్లి శ్రీనివాస్ రెడ్డి, జాడి సుందర్ రాజు, దేవదానం, మాజీ ఎంపీటీసీలు శివకుమార్, మైదాపు నాగరాజు, శివకాంత్, సోక్కం రవి, నాయకులు చిద్రపు అనిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు దేశి పేట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా, స్కీంల పేరుతో మోసాలు : ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నిజామాబాద్, నవంబర్ 08(డీడీ9 వార్త) :**

లక్కీ డ్రాలు, ఆకర్షణీయమైన స్కీంల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని భీమ్‌గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సూచించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సందీప్‌తో కలిసి శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ... తమ సర్కిల్ పరిధిలోని కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూములు లేదా నివాస స్థలాలను కేవలం లక్కీ డ్రా ద్వారా లేదా ప్రత్యేక స్కీంల కింద అతి తక్కువ ధరలకు విక్రయిస్తామంటూ ఆశ కల్పిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి మోసపూరిత ప్రకటనలను ప్రజలు నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ చట్టాలు, నిబంధనల ప్రకారం, లక్కీ డ్రాలు, స్కీంలను నిర్వహించడం అనేది శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు. ప్రభుత్వ చట్టాలను అతిక్రమించి ఎవరైనా ఇటువంటి మోసపూరిత స్కీంలు నిర్వహిస్తే, వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని




హెచ్చరించారు. ఎవరైనా సందేహాస్పద వ్యక్తులు స్కీంలు, డ్రాల పేరుతో ప్రజల వద్దకు వస్తే, ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తద్వారా మోసాలను ప్రారంభంలోనే అరికట్టవచ్చని అయన ప్రజలను కోరారు.

# నరసింహసాగర్ ఐకేపీ సెంటర్ కేటాయింపులో దౌర్జన్యం మహిళలకు అన్యాయం

**మంగపేట, నవంబర్ 08డీడీ 9వార్త**

నరసింహసాగర్ గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు సెంటర్ కేటాయింపులో దౌర్జన్యం బహిరంగంగా బయటపడింది. మూడు నెలల క్రితం సి.సి. చిక్కుల శ్రీను, సి.ఏ. నాగలక్ష్మి సమక్షంలో మహిళా సంఘాల మీటింగ్ నిర్వహించి ఐదుగురు మహిళలను అధ్యక్షులుగా అధ్యక్షులు కార్యదర్శి ఉప కార్యదర్శి కోశాధికారిగా ఐదుగురిని వివో సంఘ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఆ ఐదుగురి సమక్షంలోనే సెంటర్ ప్రారంభిద్దామని మాటిచ్చారు. కానీ ఇప్పుడు అధికార పార్టీ నాయకులు తమకు సంబంధించిన మహిళలకే సెంటర్ ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో ఏపిఎం సీసీ, సీఏ సీఏకుమ్మక్కై అసలు ఎన్నుకున్న ఐదుగురు మహిళలను ఆకస్మికంగా జాబితా నుండి తీసివేశారు. ఈ నిర్ణయంపై గ్రామ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా సి.ఏ. నాగలక్ష్మి సెంటర్ ప్రారంభ ఖర్చుల పేరుతో ఒక మహిళ వద్దనుండి రూ.10,000 తీసుకున్నారని సమాచారం. ఇదే రోజు సెంటర్






ఓపెన్ అవుతుందని చెప్పి ఏపిఎం సిసి వచ్చి సెంటర్ ఓపెన్ చెయ్యకుండా వెళ్ళిపోయారు. అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఆపినట్టు సమాచారం మహిళలకు చేసిన ఘోర మోసమని అందరూ ఖండిస్తున్నారు. మమ్మల్ని ఎందుకు సమాచారం లేకుండా జాబితా నుండి తీసివేశారో మేము అడిగినా ఎటువంటి సమాధానం ఇవ్వకుండా సి.ఏ. నాగలక్ష్మి ఎన్ని సార్లు పిలిచినా రాకుండా మహిళలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని బాధిత మహిళలు చెబుతున్నారు ఐకెపి సెంటర్ బ్యానర్ పైఅధ్యక్షురాలు పేరు ఫొన్ నెంబర్ లేకుండా సి ఎ నాగలక్ష్మీ పేరు మాత్రమే పెట్టడం పై సి ఎమహిళలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు,ఇది అధికార పార్టీ దౌర్జన్యానికి నిదర్శనం. అధికార పార్టీ నాయకులు, ఏపిఎం సిసి కుమ్మక్కై అర్హులైన వారికి అవకాశం ఇవ్వకుండా తమ అనుచరులకు సెంటర్ కేటాయించడం తీవ్ర అన్యాయం. ఈ వ్యవహారంపై అధికారులు తక్షణం విచారణ జరిపి, అసలు ఎన్నుకున్న మహిళలకే ఐకేపీ సెంటర్ హక్కులు కల్పించి, అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని మహిళలు డిమాండ్ చేస్తున్నాము. రైతుల వద్ద పారదర్శకంగా కొనుగోలు అయ్యేలా ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని, ఈ అధికార పార్టీ దౌర్జన్యాన్ని అరికట్టాలని గ్రామ మహిళలు కోరుతున్నారు.






# ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు కార్యక్రమం

**డిడి 9 వార్త ఆదిలాబాద్ జిల్లా:-**

బోరిగామా మరియు గాంధీనగర్ లో జరుగుతున్న శీతాకాల శిబిరం ఏడు రోజు లు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇచ్చోడ S.I పురుషోత్తం పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వ్యతిరేకత మరియు సైబర్ నేరగాళ్ల గూర్చి జాగ్రత్త ల గూర్చి వివరించారు. విద్యార్థుల సేవా కార్యక్రమాలను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శంకర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ హింగోలి సత్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రభాకర్, పాఠశాల హెడ్ మాస్టర్లు , గ్రామ సర్పంచులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

- **భారీ బైక్ ర్యాలీ..**
- **వైద్యశాలలో పండ్లు పంపిణీ..**

**నవంబర్ 08 డిడి 9 వార్త వెంకటా-పురం ( నూగురు)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ .అండ్. బి గెస్ట్ హౌస్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ నేతలు కేక్ కటింగ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు, అభిలాషలకు అనుగుణంగా ప్రజా పాలన ముందుకు నడిపిస్తూ, ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని సాకారం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి చెందుతుందని అన్నారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్తును అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని ఆయన అన్నారు. మండలంలోగ్రామాల నుండి భారీగా తరలి వచ్చిన కార్యకర్తలతో, బాణాసంచా కాల్చుతూ.. వెంకటాపురం లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో గల ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి చైర్మన్ చిడంమోహన్ రావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు, భద్రాచలం బి బ్లాక్ అధ్యక్షులు చిడం శివ, వెంకటాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధనపల్లి శ్రీను, చర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాలం సాయి, కిసాన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పల్నాటి ప్రకాష్, వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి రవి, మాజీ సర్పంచ్ సరస్వతి, బాలసాని వేణు, రంగయ్య నాయుడు, ప్రసాద్, మురళి, రవి, సాగర్, కిరణ్, శ్రీను మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# చిక్కడపల్లికి శీతల శవపేటిక అందజేత

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 08(డీడీ9 వార్త) :**

లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ సామాజిక సేవకు కట్టుబడి ఉన్నామని చాటుతూ తమ సీనియర్ సభ్యుడు, జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్ పహాడే సహకారంతో రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామ కమిటీకి అత్యవసరమైన శీతల శవపేటికను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామా పెద్దలు మాట్లాడుతూ.. చనిపోయిన వ్యక్తుల మృతదేహాలు చెడిపోకుండా అంత్యక్రియలకు ముందు చివరి వీడ్కోలుకు అనుకూలంగా ఉంచడానికి ఈ పరికరం ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా లయన్స్ క్లబ్ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలబడి మృతుల పట్ల గౌరవాన్ని చాటుకుందని కొనియాడారు. గ్రామ పెద్దలు, విడిసి అధ్యక్షులు కూర్మారాజుతో పాటు పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు లయన్ శ్యాంసుందర్ పహాడేకు కృతజ్ఞతలు తెలిపి, ఆయనను ఘనంగా సన్మానించారు.

# అధిక పరీక్ష రుసుము వసూలు చేసిన పాఠశాలల అనుమతులు రద్దు చేయాలి

- **ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **ఏ.ఐ.ఎస్.బి జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్**

**పెద్దపల్లి, నవంబర్ 8 (డీడీ9 వార్త):**



ప్రభుత్వం నిర్ణయించిన పదో తరగతి పరీక్ష రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.బి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్ డిమాండ్ చేశారు.

గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది ప్రైవేట్ పాఠశాలలు పరీక్ష రుసుముగా అదనంగా రూ.1000 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రుల ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, విద్యార్థులపై ఆర్థిక భారం మోపడం అమానుషమని ఆయన అన్నారు.

విద్యాశాఖ అధికారులు వెంటనే తక్షణ తనిఖీలు జరిపి, అధిక రుసుము వసూలు చేసిన పాఠశాలల అనుమతులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పరీక్ష రుసుము వసూళ్లలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే, తల్లిదండ్రులు మండల విద్యాధికారిని (ఎం ఈ ఓ) సంప్రదించాలని సూచించారు.

కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కూడా లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారు. కనీస అర్హతలేని వారిని బోధనకు నియమించడం విద్యా నాణ్యతను దెబ్బతీస్తుంది. విద్యాశాఖ దీనిపై దృష్టి సారించాలి అని అన్నారు.

# ఎన్టీపీసీలో టెండర్ వివాదం..!

- **చట్టబద్ధంగా గెలిచినా చట్టవిరుద్ధ అడ్డంకులు!**
- **కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యంపై కుందనపల్లి గ్రామస్థుల ఆందోళన**
- **పోలీస్ కమిషనరేట్ ఎదుట ధర్నా – న్యాయం చేయాలని డిమాండ్**

**పెద్దపల్లి, నవంబర్ 8 (డీడీ9 వార్త):**

రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని బూడిద చెరువు టెండర్‌పై స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ, కుందనపల్లి గ్రామస్థులు శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గ్రామస్థులు మాట్లాడుతూ... ఆన్‌లైన్ టెండర్‌ను చట్టబద్ధంగా దక్కించుకున్నప్పటికీ, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, ఎమ్మెల్యే ప్రోత్సాహంతో తమ పనులను అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. కుందనపల్లి గ్రామానికి చెందిన ఆల్లెటి గణేష్ మీడియాతో మాట్లాడుతూ, తాము చిలక ప్రసాద్, దువ్వాసి పరమేశ్‌లతో కలిసి ఇండియా వైడ్ ఆన్‌లైన్ టెండర్ ద్వారా ఎన్టీపీసీ బూడిద చెరువు పనులను పొందామని తెలిపారు. తాము ఎంసి కన్స్ట్రక్షన్ ఇంజనీరింగ్ సంస్థ ద్వారా మిషన్ పర్మిషన్ కూడా తీసుకున్నప్పటికీ, మిషన్‌ను తీసుకెళ్లే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారని ఆయన వివరించారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతోనే ఈ అడ్డంకులు సృష్టిస్తున్నారు. మా టెండర్‌ను నిలిపి, టెండర్ లేని కాంగ్రెస్ కార్యకర్తలకు సంబంధించిన మిషన్ నడుస్తోంది అని గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు కూడా స్పష్టమైన చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని వారు అన్నారు. మేము సీఐ దగ్గరకు వెళ్లగా, ఆయన ఎమ్మెల్యేతో మాట్లాడి, ఆయన చెప్పిన విధంగా పని చేయాలని సూచించారు అని గణేష్ చెప్పారు. ఎమ్మెల్యే కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకేనా లేక ప్రజలందరికీనా?"అని గ్రామస్థులు ప్రశ్నించారు. తమకు అన్యాయం జరిగితే డీఎస్పీకి ఫిర్యాదు చేయడమే కాకుండా, ఈ అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని, అవసరమైతే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా ఆ అంశాన్ని ప్రస్తావిస్తామని హెచ్చరించారు. కుందనపల్లి గ్రామస్థులు మా టెండర్ చట్టబద్ధమైనది. మాకు న్యాయం కావాలి అని నినదిస్తూ ధర్నా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి ధర్నా

- **సింగరేణి ఆర్జీ–3 ఏరియా జిఎం ఆఫీస్ ఎదుట ఆందోళన – పలు డిమాండ్లతో మెమోరాండం సమర్పణ**

**పెద్దపల్లి,నవంబర్ 08(డీడీ9 వార్త):**

సింగరేణి వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఆర్జీ-3 ఏరియా జిఎం ఆఫీస్ ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్జీ-3 జిఎంకి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో, మెడికల్ బోర్డు, సొంత ఇల్లు పథకం, అలవెన్సులపై పెర్క్స్, మారుపేర్ల సమస్యలు, డిస్మిస్ అయిన కార్మికుల పునరుద్ధరణ, జూనియర్ అసిస్టెంట్లు, వికే, జేకే విభాగాలలో పర్మనెంట్ ఉద్యోగుల సమస్యలు, అలాగే 150 మాస్టర్ల నిబంధన సర్క్యులర్ ఎత్తివేత వంటి పలు పెండింగ్ అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఓసీపీ-1 నుండి ఫిట్ సెక్రటరీ నక్క రమేష్, కే.శ్రీనివాస్, ఓసీపీ-2 నుండి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్, సురేష్, ఏఎల్‌పీ నుండి ఫిట్ సెక్రటరీ గంగాధర్, జిఎం కమిటీ సభ్యులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రాజు, రంజిత్, కిరణ్, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు నరేష్, లక్ష్మణ్, కొమురయ్య పాల్గొన్నారు.




# 15 లీటర్ ల గుడుంబా పట్టివేత

**ఏటూర్ నాగారం నవంబర్ 08 (డిడి 9 వార్త)**

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో అక్రమంగా గుడుంబా విక్రయాలు జరుగుతున్నావని నమ్మదగిన సమాచారం మేరకు వాసం రవిశంకర్ అనే వ్యక్తి కి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తాళ్లగూడెం నుండి రోయ్యూరు కి గుడుంబా ని తీసుకువాస్తున్నాడనే సమాచారం రాగ ఏటూరునాగారం ఎస్ ఐ రాజ్ కుమార్, నరేష్ లు తన సిబ్బంది తో కలిసి వెళ్లి రోయ్యూరు కి వెళ్తుండగా మోటార్ సైకిల్ ని ఆపి అతని దగ్గర 15 లీటర్ ల గుడుంబా ని మరియు బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాదినం చేసుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో కానిస్టేబుల్ లు సుధాకర్, సదానందం లు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మంగపేట నవంబర్ 08డీడీ 9వార్త**

ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగపేట మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కార్యకర్తలకు తినిపించారు సిఎం రేవంత్ రెడ్డి కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తీసుకువచ్చి అట్టడుగు



బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి చెందుతుంది

వ్యవసాయం కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి రుణమాఫీ చేసి దేశంలోనే మార్గదర్శిగా నిలిచారు మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి అన్ని రంగం లో మహిళలు ఆర్థికంగా ఎదగాలని వడ్డీలేని రుణాలు , ఉచిత బస్సు సౌకర్యం, వంట గ్యాస్ , గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్లు ఉచిత విద్యుత్ ను అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన ఘనత.ఆరోగ్యశ్రీ పెంపు ఉచిత వైద్యం అందించారు నిరుద్యోగులకు ఉద్యోగాలు మన ప్రజా ప్రభుత్వం లో ఇచ్చారు ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించి కడుపు నిండా పౌష్టికాహారం తినాలని సంకల్పంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం అందించిన ఘనత వారికే చెందుతుంది అందుకే మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి అందించి ప్రతి హృదయాల్లో కొలువై ఉన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు భగవంతుని అనుగ్రహం తో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ రాష్ట్రానికి సుభిక్షంగా వారి సేవలు ప్రజలకు కలగాలని మనసా వాచా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాము అని అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు,మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, మండల యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కాంద్రకోట వారి బాసట

**చర్ల, నవంబర్ 8 ( డిడి 9 వార్త )**

బట్టి గూడెం గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు కీర్తిశేషులు కాంద్రకోట వెంకట శేషమాంబ జ్ఞాపకార్థం వారి కుమార్తె ఆర్ఎంపీ డాక్టర్ కె.సుధారాణి, మనవడు టి. రాజేష్ లు ఐదువేల రూపాయల నిత్యవసర వస్తువులను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ మా తల్లి కీర్తిశేషులు కాంద్రకోట వెంకట శేషమాంబ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జయంతి వర్ధంతి నాడు మా స్తోమతకు మేము పేదవారికి సహాయం చేస్తున్నామని దానిలో భాగంగా బట్టి గూడెం అగ్ని ప్రమాద బాధితులకు మా వంతుగా నిత్యవసర వస్తువులు వంట పాత్రలను వితరణ చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా మా అమ్మ కాంద్రకోట వెంకట శేషమాంబ జ్ఞాపకార్థం పిల్లలకు పుస్తకాలను వితరణగా ఇచ్చామని వనవాసి కళ్యాణ పరిషత్ లో మా వంతు సహాయం చేసామని మనిషి లేకపోయినా వారు నేర్పిన క్రమశిక్షణ సహాయం చేయాలి అన్న భావనతో వారిని వారి పేరుని చిరస్మరణీయంగా నిలిపేందుకు మా వంతుగా పేదలకు సహాయం చేస్తున్నామని ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మా వంతుగా మేము మా స్తోమత ఉన్నంత వరకు కీర్తిశేషులు కాంద్రకోట వెంకట శేషమాంబ జ్ఞాపకార్థం పేదలకు సహాయము చేసే విధానాన్ని కొనసాగిస్తామన్నారు . అందరం మన తల్లిదండ్రులను గౌరవించాలని ఎన్నో కష్టాలు అనుభవవించి మనల్ని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారిని కంటికి రెప్పలాగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని నేడు కొంతమంది ఆ బాధ్యతను మరిచి వారిని వృద్ధాశ్రమాలలో రకరకాల చిత్రహింసలకు గురి చేస్తున్నారని అలా చేయటం సరికాదని చిన్నప్పుడు మనల్ని ఎలాగైతే వారు



మనపై ప్రేమచూపించారో వారికి కూడా వృద్ధాప్యంలో మనం అలాగే ప్రేమ చూపించి వారికి సంతోషం కలిగే లాగా ప్రవర్తించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సుధారాణి, రాజేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ నానిపల్లి భద్రం , ఫీల్డ్ అసిస్టెంట్ కణితి నారాయణ, గుమస్తా కల్లూరి నరసింహ రావు (జి పీ ), సోడి బాబూరావు బాధితులు ఇర్ప నాగేష్, లక్ష్మి పాల్గొన్నారు .

# క్రీడల ద్వారా దారుఢ్యం, మానసిక ప్రశాంతత : ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి

**నిజామాబాద్, నవంబర్ 08(డీడీ9 వార్త) :**

క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, శారీరక దారుఢ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా చేకూరుస్తాయని ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, సీఐ శ్రీధర్ రెడ్డిలు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెండోరా పోలీసుల ఆధ్వర్యంలో పోచంపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల



త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఈ పోటీలలో అధిక సంఖ్యలో యువతీయువకులు పాల్గొనడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, వారి ఉత్సాహం అభినందనీయమని కొనియాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యమని తెలిపారు. సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత తమ శక్తిని, సమయాన్ని సానుకూల అంశాలపై కేంద్రీకరించాలని సూచించారు. ముఖ్యంగా, మత్తు పదార్థాల వలన కలిగే తీవ్రమైన దుష్ప్రభావాలను వివరించి, వాటికి పూర్తిగా దూరంగా ఉండి, చక్కటి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. యువత చట్టాన్ని గౌరవించి, పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్సై సుహాసిని ఆధ్వర్యంటో ఈ వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన పోలీస్ సిబ్బందిని ఏసీపీ, సీఐ లు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం టోర్నమెంట్ లో విజేతలైన జట్లకు ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ లో కాంట్రాక్టర్ దందా

- **సీఎస్పీ ప్యాకేజ్–6లో కార్మికులకు అన్యాయం! 47 మందికి కట్ చేసిన అలవెన్స్ వెంటనే చెల్లించాలి!**
- **కార్మికుల కష్టానికి ప్రతిఫలం ఇదేనా? – కడారి సునీల్ ఫైర్!**



**పెద్దపల్లి, నవంబర్ 8 (డీడీ9 వార్త):**

రామగుండం ఎన్టీపీసీ సీఎస్పీ ప్యాకేజ్-6లో కాంట్రాక్టు కార్మికులపై అన్యాయం జరిగిందంటూ ఏఐటీయూసీ భగ్గుమంది. నార్త్ ఇండియాలోని ఆకాష్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ అనే కంపెనీ కాంట్రాక్టర్‌గా టెండర్ దక్కించుకొని, 30 ఏళ్లుగా కార్మికులు పొందుతున్న నెలవారీ అలవెన్స్‌ను ఒక్కో కార్మికుడికి రూ.2000 చొప్పున కట్ చేయడంపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లెస్ అమౌంట్ కి టెండర్ వేసుకున్నాం అంటూ కార్మికుల హక్కులను తుంచేస్తున్నారా? అంటూ ప్రశ్నించిన సునీల్, కటింగ్ చేసిన అలవెన్స్ మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. తెలంగాణాలో ఉన్న ఎన్టీపీసీ ప్రాజెక్టుల్లో నార్త్ ఇండియన్లకే టెండర్లు ఇచ్చే ధోరణిని తీవ్రంగా ఖండించారు. “తెలంగాణలో కాంట్రాక్టర్లు లేరా? లేక వారు అర్హులు కారా?” అని నిలదీశారు.

అలవెన్స్ కటింగ్ అంశంపై ఎన్టీపీసీ హెచ్ఆర్ విభాగం, ఏజీఎం సహా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకువచ్చి కార్మికుల హక్కులు పునరుద్ధరించాలంటూ సునీల్ డిమాండ్ చేశారు.



# గుంతలు పూడ్చసంకల్పించిన బైక్ బాటసారికి తోడుగా టివిటి పల్లెవాసులు

**ఆదిలాబాద్ జిల్లా , నవంబర్ 8(DD 9వార్త):-**

బోథ్ మండలం నుంచి సోనాల మండలంకు ఒక దగ్గరి 7కిలోమీటర్లు తారు వేసిన రహదారి టివిటీ పల్లె మీదుగా ఉంది.ఈ మార్గంలో బస్ సౌకర్యం లేదు కానీ నిత్యం వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు.అతి వర్షాల వల్ల రహదారి అక్కడక్కడా గుంతలు పడి ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బంది కరంగా మారింది. ఇలా ఉండడంతో అదే మార్గం గుండా ప్రతి రోజు ఉపాధి నిమిత్తంద్విచక్ర వాహనం పైన ప్రయాణం చేసే బోథ్ మండల కేంద్రానికి చెందిన యువకుడు ప్రమోద్, శనివారం రోజు ఒక ఆలోచన వచ్చి గుంతలను పూడ్చాలని సంకల్పించి ఆయన ఇంటి నుండే ఒక బకెట్ తీసుకొని వచ్చి గుంతలు పూడ్చటం మొదలు పెట్టాడు.అది చూసిన చుట్టు పక్క చేన్ల లో పని చేస్తున్న టీవి టీ పల్లె వారు జత కలిసి గుంతలు పుడ్చారు. గుంతలు పూడ్చ సంకల్పించిన బైక్ బాటసారికి టివిటి పల్లె వాసులు తోడుగా నిలిచి నట్లయింది. ఆ గ్రామానికి చెందిన, కొడప జైతు, కొడప గంగాధర్ తదితరులు గుంతలు పూడ్చటంలో సహాయ పడ్డారు. కొంతమందికి వచ్చిన ఆలోచనలు ఇతరు లను కూడా కదలింపచేస్తాయంటారు కదా!అది నిజం కదా!



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి.
- తెలంగాణ అభివృద్ధి , ప్రజా సంక్షేమమే ధ్యేయం - అభివృద్ధియే తన లక్ష్యం.

**కరకగూడెం నవంబర్ 8 డి డి 9 వార్త**






మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం యందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ టైగర్ జననేత గౌ.శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇగ్బాల్ హుస్సేన్ బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు..

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,**

తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా సంక్షేమమే ధ్యేయం అభివృద్దియే తన లక్ష్యంగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య, సీనియర్ నాయకులు నేతాజీ, మండల నాయకులు ఎర్ర సురేష్,ఉప సర్పంచ్ కోరం వేంకటేశ్వర్లు, మండల నాయకులు పూజారి వెంకన్న, గొగ్గలి రవి, చందా నాగేశ్వరావు, షేక్ రఫీ, అత్తే సారయ్య, కరకపల్లి నాగేష్, గాంధర్ల రామనాథం, గొగ్గలి కృష్ణ పోలేబోయిన సీతారాంబాబు, జిమ్మిడి నవీన్, జాడి శ్రీను, కోరగట్ల విశ్వనాథం,తోలెం నారాయణ, తోలేం అప్పారావు, ఎల్లబోయిన సత్యం, ఎల్లబోయిన బుచ్చయ్య, ఎర్రం పోట్టయ్య, వడ్లకొండ సాంబశివరావు,సీనియర్ నాయకులు ,కార్యకర్తలు ,మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# గౌరవ సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు..

**మణుగూరు/నవంబర్ 8 డి డి 9 వార్త ( ప్రతినిధి )**

మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం జాతీయ అధ్యక్షులు బీసీ జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వం వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి సోమేశ్వర్ గౌడ్ వారి ఆధ్వర్యంలో గుర్రం శ్రీనివాస్ . శేషగిరి నగర్ వార్డుకు చెందిన శ్రీనివాసులు మణుగూరు మండల గౌరవ సలహాదారుగా శనివారం బాధ్యతలు, నియామకపాత్రము ఇచ్చి అధికారికంగా నియమించడం జరిగినది. శ్రీనివాసులు మాట్లాడుతూ. ఈ బాధ్యతను ఎంతో నమ్మకం తోటి అప్పజెప్పినందుకు బీసీ సంఘంనికి ఎంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు . నియోజకవర్గ ఉపాధ్యక్షుడు. పెనుగొండ రవి మండల కోశాధికారి. పొదిల వీరబాబు , మధు. మరియు మహిళా మండల నాయకురాలు, మండల అధ్యక్షురాలు బాసెట్టి కవిత , మండల ప్రధాన కార్యదర్శి బింగి రమాదేవి , కోశాధికారి గూడారపు శిరీష గౌరవ మండల ప్రచార కమిటీ చైర్మన్. బొల్లు నరసమ్మ , గౌరవ అధ్యక్షురాలు. బెక్కం జయమ్మ , గౌరవ సలహాదారు. రోహిణి యాదవ్ ,.



వీరి అందరి సమక్షంలో నియమించడం జరిగినది. జై బీసీ జై జై బీసీ జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి. బీసీల ఐక్యత వర్ధిల్లాలి..

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

# శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మణుగూరు / నవంబర్ 8 డి డి 9**

మణుగూరు మండలం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. ఎలాంటి పొలిటికల్ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ లేదు. అట్టడుగు స్థాయి నుండి రాజకీయం మొదలుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీగా విజయం సాధించి ప్రజా ప్రతినిధిగా పొలిటికల్ కెరీర్ మొదలు పెట్టారు. తన శక్తి సామర్థ్యాలతో తక్కువ కాలంలోనే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. తన రాజకీయ వ్యూహాలు, పదునైన విమర్శనాస్త్రాలతో అనతి కాలంలోనే పెద్ద నేతగా గుర్తింపు పొందారు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ గారు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గారు, మండలం మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య గారు, (INTUC) మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు గారు, బొగ్గు ముఠా అధ్యక్షులు రాంబాబు గారు, అశ్వాపురం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ గారు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు గారు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా గారు, అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...






## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**బజార్ హత్నూర్, డిడి9 వార్త, నవంబర్ 8:-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో శనివారం రోజు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 56 వ పుట్టిన రోజు5 వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నరసయ్య కొవ్వొత్తి వెలిగించి కేక్ కట్ చేశారు.అనంతరం కార్యకర్తలందరు చప్పట్లు కొడుతూ సీఎం కు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కార్యకర్తలు, నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జల్కెపాండురంగ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ పోరెడ్డినారాయణ, గవ్వల దేవేందర్, విఠల్, మెస్రం

జంగుబాపు,గణేష్,రమేష్, శివుడు బత్తిని కిషన్, పడ్వాల్ రాజు, రాజాక్,అరె పాండు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనక దుర్గ మాత మహాజాతర అందరు ఆహ్వానితులే!

**బజార్ హత్నూర్, డిడి 9వార్త, నవంబర్ 8:-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని ప్రధాన నది ఐన కడెం నది పరివాహక తీరంలో ఒక కనక దుర్గ జలపాతం ఉన్నది. దాని దరి దాపుల్లోనే బండరేవ్ సొనాల మండలం వైపు నుంచి వచ్చే వాగుమీద ఒకజలపాతం ఉంది. ఈరెండుజంటజలపాతములుఎంతోసుందరదృశ్యాలున్న ప్రదేశంలోని అటవీ ప్రాంతం లో దుర్గమ్మ గుడి వెలసినది. ఈ దుర్గ దేవికి 20 ఏళ్లుగా మహాజాతరను నిర్వహిస్తున్నారు. గిర్నూర్ గ్రామ పంచాయతీ వారు ఈ అమ్మ వారి వద్ద అన్న దానం, భజన కార్యక్రమం లాంటి అధ్యాత్మికభక్తి తదితర కార్యక్రమం లు ఎంతో భక్తి శ్రద్దలతో ఏటా నిర్వహిస్తారు. కార్తీక మాసం సందర్భంగా ఈ కార్యక్రమం చేస్తున్నందున పవిత్ర కడెం నదిలో భక్తులు వచ్చి ఇక్కడకార్తీక స్నానంలు ఆచరించిఅమ్మవారినిదర్శించుకుంటారు.జలపాతంలుచూడముచ్చట గా ఉంటది. భీమన్న దేవుని గుడి, గొలుసులగుండం తదితర మరికొన్నిచూడదగ్గ క్షేత్రాలు ఉన్నవి. పచ్చిక బయల్లు, సీతాఫలాలు, నాగజెముడు, తప్సీ బంక చెట్లు ఇక్కడి అటవీ విశేషాలు. పెట్టని కోటగోడ లాంటి గోడ జల పాతం వద్ద ముసిమి గోలిపే అందాలుకడెం ఎత్తిపొసే వద్ద సుందరదృశ్యంలుఅగుపిస్తవి.ఇక్కడ పిట్టకాళ్ళు అనేది జలపాతం కు ఎడం వైపున ఉంది. ఈ పిట్ట కాళ్లు అనేది ఇక్కడిబండలపైనమొలకలుగామొలుస్తుంది.ఈపిట్టకాళ్ళుఆయుర్వేదం కోసంఉపయోగం వస్తుందనిపెద్దలు చెప్తుంటారు.బోథ్ నియోజకవర్గంలోని సప్త గుండాలలో ఇదొకటి. ఈ తీర ప్రాంత అమ్మ వారికి తీపి పదార్థాలు, పిండివంటలు అంటేనేఇష్టం. తప్పి కూడా దుర్గమ్మకదాఅనిబలులుఇవ్వ కూడదు. ఇస్తేవెంటనే అమ్మఆగ్రహం చెందుతుంది.ఆమె ఆగ్రహం కు గురి కాకుండా ఉండాలనిపూర్వి కుల సలహా.ఈ ప్రాంతానికి పురాతన చారిత్రకత కూడా ఉంది. శాతవాహనులు, కాకతీయ రాజులు ఏలిన ప్రదేశం, ఇక్కడి పురాతన కట్టడాలు కాలగర్భంలో కలసిపోయినవి.దుర్గ గుడి దగ్గర అలనాటి కోనేరు ఉంది. ఇక్కడ ఉన్న ఇటుకలు రామప్ప దేవాలయం వద్ద ఎలాగునీటిమీదతెలియాడుతవో ఇవి కూడా అలాగేనని పెద్దలు చెప్పేడివారు.ఈ తీర ప్రాంతం లోని ఇటుకలు, రాళ్లు, రప్పలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో సోషల్ ఫారెస్ట్రి వారు తీసుకొని వెళ్లి పురాత్తత్వ శాఖ ద్వారా సాలర్ జంగ్ మ్యూజియంకు తరలించి భద్రపర్చినట్లు సమాచారం. ఎంతోమంది భక్తులు, పర్యాటకులు, వస్తుంటారు.